## తెలంగాణ హైకోర్టుకు నలుగురు అడిషనల్ జడ్జిలు..

హైదరాబాద్ : తెలంగాణ హైకోర్టుకు నలుగురు అదనపు న్యాయమూర్తులు నియమితులయ్యారు. వీరిని నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. జస్టిస్ తిరుమల దేవి వచ్చే ఏడాది జూన్ 1 వరకు, జస్టిస్ రేణుక యార, జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ, జస్టిస్ మధుసూదన్ రావు హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా రెండేళ్ల పాటు కొనసాగుతారని రాష్ట్రపతి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.వీరు నలుగురు శుక్రవారం బాధ్యతలు తీసుకునే అవకాశం ఉంది. మరోవైపు హైకోర్టు చీఫ్ జస్టిస్ గా జస్టిస్ సుజోయ్ పాల్ నియమితులైన సంగతి తెలిసిందే.


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి

రి.నెం. 119/2015

ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా

ఉచిత కళ్యాణ మండపం | స్వయం ఉపాధి శిక్షణ | ఉచిత రక్తదానము | ఉచిత న్యాయ సలహాలు | ఉచిత కంప్యూటర్ శిక్షణ

సంప్రదించవలసిన చిరునామా

అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.LL.B

ఆళ్లగడ్డ

9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | గురువారం 23-01-2025 | సంపుటి : 06 | సంచిక : 251 | పేజీలు : 8 | వెల : రూ 3-00


## హెచ్ విడిసి సాంకేతికత అమలులో సహకారం అందించండి




దావోస్:హిటాచీ ఇండియా ఎండి భరత్ కౌశల్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వెడేర్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... సమర్థవంతమైన పవర్ ట్రాన్స్ మిషన్ కోసం రాష్ట్రంలో హెచ్ విడిసి (హై వోల్టేజి డైరక్ట్ కరెంట్) వంటి అధునాతన సాంకేతికతలను అమలు చేయడంలో సహకరించండి. వైజాగ్ మెట్రో ప్రాజెక్టు, గ్రీన్ ఎనర్జీ కార్యక్రమాలకు సాంకేతిక సహకారాన్ని అందించండి. సస్టెయినబుల్ డెవలప్ మెంట్ గోల్ లక్ష్యానికి అనుగుణంగా ఇన్నొవేషన్ పార్కు స్థాపనకు మద్దతునివ్వండి. ఎనర్జీ సెక్టార్ లో వైవిధ్యమైన టాలెంట్ పూల్ ను అభివృద్ధి చేయడానికి స్కిల్ డెవలప్ మెంట్ ఇనిషియేటివ్స్ లో చేయూతనివ్వండి. రాష్ట్రంలో 3 వేస్ట్-టు-ఎనర్జీ (డబిఇ) ప్లాంట్‌ల (కడప, అనంతపురం, తాడేపల్లిగూడెం) ఏర్పాటుకు సంబంధించి గత ప్రణాళికలను పునఃపరిశీలించి... వాటిని గ్రౌండింగ్ చేసే కార్యక్రమాలను వేగవంతం చేయండి. ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేకించి వైజాగ్,

### వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణాన్ని వేగవంతం చేయండి
### హిటాచీ ఇండియా ఎండి భరత్ కౌశల్ తో మంత్రి లోకేష్ భేటీ

విజయవాడ, తిరుపతి పరిసర ప్రాంతాల్లో స్థలం, ప్రతిభగల యువ నిపుణులు అందుబాటులో ఉన్నారు. 2030నాటికి 78 గిగావాట్ల సోలార్, 35 గిగావాట్ల సోలార్ ఎనర్జీ లక్ష్యంగా క్రీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలను ఎపి ప్రభుత్వం ప్రకటించిందని మంత్రి లోకేష్ తెలిపారు.హిటాచీ ఇండియా ఎండి భరత్ కౌశల్ మాట్లాడుతూ... హిటాచీ ఇండియా రాబోయే నాలుగైదేళ్లలో భారత్ లో తమ కార్యకలాపాల విస్తరణ, అప్ గ్రేడేషన్, ఎనర్జీ ట్రాన్స్ మిషన్, ట్రాన్సిషన్ ప్రొడక్ట్ విభాగాల అభివృద్ధికి రూ.2వేల కోట్లు పెట్టుబడి పెట్టాలని భావిస్తోంది. జాన్సన్ కంట్రోల్స్-హిటాచీ ఎయిర్ కండిషనింగ్ ఇండియా లిమిటెడ్ (ఏఅఊ-ఎఔ) సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి, విజయవాడ, కాకినాడలో బహుళ నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ప్రారంభించింది. అనంతపురం బొబ్బిలిలో మరో రెండు కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నాం. 2018లో ఆంధ్రప్రదేశ్‌లో మూడు వేస్ట్-టు-ఎనర్జీ (డబిఇ) ప్లాంట్‌లను నిర్మించడానికి హిటాచీ జోసెన్ ఇండియా కాంట్రాక్టులను పొందింది. ఈ ప్లాంట్‌లను కడప, అనంతపురం, తాడేపల్లిగూడెంలలో స్థాపించాలని నిర్ణయించాం. కంపెనీ సహచరులతో చర్చించి ఈ ప్లాంట్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. రియల్ టైమ్ డేటా అనలిటిక్స్ ద్వారా పబ్లిక్ సర్వీస్ డెలివరీని మెరుగుపరిచే సిస్టమ్‌లను హిటాచీ అభివృద్ధి చేస్తోందని చెప్పారు.

## వేద విద్యార్థుల కుటుంబాలను ఆదుకుంటాం : చంద్రబాబు



అమరావతి : కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంత్రాలయం వేద పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు మృతి చెందడం పట్ల ముఖ్య మంత్రి చంద్రబాబు గ్భాం తిని వ్యక్తపరిచారు. హంపీకి వెళ్తూ పొరుగు రాష్ట్రంలో ప్రమాదానికి గురైన వారికి అవసరమైన వైద్య సాయం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఎంతో భవిష్యత్తు ఉన్న వేద విద్యార్థుల అకాల మరణంతో తీవ్ర శోకంలో ఉన్న వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వేద విద్యార్థులతో పాటు డ్రైవర్ కుటుంబాన్ని కూడా ఆదుకుంటామని ట్విటర్‌లో పేర్కొన్నారు. కర్ణాటక రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లా వాసుల మృతి పట్ల మంత్రి రాంప్రసాద్‌రెడ్డి (విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కర్ణాటక జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో బుధవారం వేకువ జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఏపీకి చెందిన విద్యార్థులతో పాటు నలుగురు దుర్మరణం చెందారు. మృతులను మంత్రాలయం వేదపాఠశాలకు చెందిన వారిగా గుర్తించారు. విద్యార్థులు వాహనంలో కర్ణాటక హంపీ క్షేత్రంలోని నరహరి తీర్థుల ఆరాధన కోసం తుఫాను వాహనంలో బయలుదేరి వెళ్లారు.మంత్రాలయం నుంచి మంగళవారం రాత్రి బయలుదేరి వెళ్లగా.. ఉత్తరకన్న జిల్లాలో సింధనూరు వద్ద ప్రమాదానికి గురైంది. ప్రమాదం జరిగిన సమయంలో వాహనంలో 14 మంది విద్యార్థులు ఉన్నారు. ఘటనలో వాహనం డ్రైవర్‌తో పాటు మరో ముగ్గురు విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో డ్రైవర్ శివ, విద్యార్థులు అభిలాష, హైవదన, సుజేంద్ర, ఉన్నారు.


## 'శీష్ మహల్' ఆప్ మోసాలకు నిలువుటద్దం: మోదీ



న్యూఢిల్లీ: ప్రజలకు గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన ఆప్ ఆద్మీ పార్టీ రోజుకో హామీ ఇచ్చి ప్రజలను మభ్యపెడుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కేజ్రీవాల్ తన కోసం కోట్లు వెచ్చించి 'శీష్ మహల్' నిర్మించుకుకున్నారని, ఆప్ మోసాలు, నయవంచనకు ఇదే నిదర్శనమని చెప్పారు. బీజేపీ కార్యకర్తలతో 'ఆన్‌లైన్' ముఖాముఖీలో మోదీ బుధవారంనాడు మాట్లాడుతూ, ఆప్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేదని ఓటర్లు కోపంతో ఉన్నారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి బూత్ నుంచి 50 శాతం ఓట్లతో బీజేపీ విజయం సాధించేందుకు కార్యకర్తలంతా కృషి చేయాలని కోరారు. 'ఆప్' విపత్తును ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు.ఢిల్లీలో చాలా చోట్ల ఓడిపోతున్నామని గ్రహించినందువల్లే ఆప్ రోజుకో వాగ్దానం చేస్తోందని, పూర్వాంచల్ ప్రజలను ఢిల్లీ నుంచి పంపించేసేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఆప్, కాంగ్రెస్ ప్రభుత్వాలవల్ల గత 25 ఏళ్లుగా ఢిల్లీ ప్రజలు మోసపోతున్నారని అన్నారు. ఆప్‌ను సాగనంపడటం వల్ల అభివృద్ధి భారతంలో అభివృద్ధి చెందిన ఢిల్లీ కలను సాకారం చేసేందుకు మార్గం సుగమమవుతుందని చెప్పారు.

**లిక్కర్ దొరుకుతుంది కానీ... :** ఢిల్లీ ప్రభుత్వం కనీస అవసరాలైన నీళ్లను కూడా అందించలేకపోతోందని ప్రధాని అన్నారు. "లిక్కర్ దొరుకుంది కానీ నీళ్లు దొరకవు" అని వ్యాఖ్యానించారు. బీజేపీని ఎన్నుకుంటే ఇంటింటికి తాగునీరు సౌకర్యం కల్పిస్తామనే భరోసాను కార్యకర్తలు ప్రజలకు చేరవేయాలని కోరారు. దయనీయమైన రోడ్లు, డ్రైనేజీ, అపరిశుభ్రతతో ఢిల్లీ ప్రజలు పడుతున్న అవస్థలు, ఈ దిశగా ఆప్ వైఫల్యాన్ని ఎండగట్టాలని అన్నారు. యమునా నదీ ప్రక్షాళనను వాగ్దానం చేసి విఫలమైన ఆప్ ఇప్పుడు కొత్త వాగ్దానాలిస్తోందని, పేదలకు ఇళ్లు కట్టిస్తామని విఫలమైందని, కేంద్రం పేదల కోసం వేలాది ఇళ్లు కట్టించిందని చెప్పారు. మధ్యతరగతి ప్రజానీకం స్థితిగతుల మెరుగుకు బీజేపీ కట్టుబడి ఉందని, మెట్రో, హైవేల నిర్మాణానికి భారీగా ఖర్చు చేసిందని చెప్పారు. లక్షలాది మంది ఢిల్లీ ప్రజలతో సహా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఫేట్‌ను 8వ పే కమిషన్ మారుస్తుందని భరోసా ఇచ్చారు.

## రాజధాని అమరావతికి మళ్లీ గుడ్ న్యూస్



అమరావతి, జనవరి 22: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాజధాని నిర్మాణానికి రూ.11 వేల కోట్లు విడుదల చేయాలని హుడ్కో నిర్ణయించింది. ఈ మేరకు ముంబైలో జరిగిన హడ్కో బోర్డు సమావేశంలో నిర్ణయించినట్లు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం చేశారు. రాజధాని అమరావతి నిర్మాణానికి హడ్కో ద్వారా రూ.11 వేల కోట్ల రుణం కోసం తమ ప్రభుత్వం సంప్రదింపులు జరిపిందని ఆయనగుర్తుచేశారు.ఈ సంప్రదింపులతో హడ్కో సానుకూలంగా స్పందించిందన్నారు. ఈ హడ్కో నిర్ణయంతో రాజధాని అమరావతి పనులు వేగవంతవవుతాయని ఆయన స్పష్టం చేశారు.గతేడాది మే, జూన్ మాసంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి ఆంధ్రప్రదేశ్ ఓటరు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వంకొలువు తీరింది. దీంతో గత ఐదేళ్లుగా.అంటే 2019 నుంచి 2024 మే మాసం వరకు వైసీపీ పాలనలో రాష్ట్ర రాజధాని ఏదో.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొంది. అలాంటి వేళ.. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ఓటర్లు స్పష్టమైన తీర్పు ఇవ్వడంతో.. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అంతేకాదు.. రాజధాని అమరావతితోపాటు రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి తాము సైతం సహాయ సహకారాలు అందిస్తామంటూ ఎన్నికల ప్రచారంలో బీజేపీ అగ్రనేతలు, ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సైతం ప్రకటించిన విషయం విధితమే.ఇక కేంద్రంలో ఎన్డీయే సర్కార్, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరడంతో.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. కేంద్ర బడ్జెట్‌లో సైతం అమరావతి నిర్మాణానికి నిధులు సైతం కేటాయిస్తోంది. ఇక దేశీ, విదేశీ సంస్థలు సైతం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. మరోవైపు రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు ఆయన కేబినెట్ సహచరులు దావోస్‌లో పర్యటిస్తున్నారు.ఇంకోవైపు గత ఐదేళ్లలో రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు జరగలేదు. సరికద.. ఉన్న పరిశ్రమ అమర రాజా సైతం పక్క రాష్ట్రానికి తరలిపోయింది. అలాగే లూలు సంస్థ సైతం గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేయలేదు. కానీ చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తిరిన అనంతరం విశాఖ, తిరుపతి, విజయవాడలల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ సానుకూలంగా స్పందించింది. అలాంటి వేళ.. రాజధాని నిర్మాణానికి హుడ్కో నిధులు కేటాయించడం వల్ల.. ఆ ప్రాంతం మరింత త్వరితగతిన అభివృద్ధి చెందుతోందని అక్కడి వాసులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 22- మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి చిన్న ఇబ్బందులు కూడ తలెత్తకుండా శ్రీస్వామి అమ్మవార్లను సంతృప్తికరంగా దర్శించుకునేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం దేవస్థాన అన్న ప్రసాద వితరణ భవన ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ రూంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల నిర్వహణపై జిల్లాధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పి యుగంధర్ బాబు, శ్రీశైలం సబ్ డిఎఫ్ఓ మహమ్మద్ అన్వర్ ఆలీ, సబ్‌కలెక్టర్ సాదిక్ త్రివినాద్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఫిబ్రవరి 19 నుండి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో దేవస్థానం సిబ్బంది, పోలీస్, జిల్లా అధికారులు సమన్వయముతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసేందుకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని సూచించారు. శాఖల వారిగా సమీక్షిస్తూ, అవసరమైన ప్రతిపాదనలను సమర్పిస్తే దేవస్థానం కార్యనిర్వహణాధికారిని సమన్వయం చేసి సంబంధిత ఏర్పాట్లపై చర్యలు తీసుకుంటామన్నారుభక్తులకు చేసే ఏర్పాట్లపై 200 శాతం పకడ్బంది ప్రణాళికలు రూపొందిస్తే 100 శాతం అమలులోకి వస్తాయన్నారు. ప్రధానంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు, టాయిలెట్స్, పార్కింగ్, రవాణా, భక్తులకు శీఘ్రదర్శనం తదితర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా వెంటనే స్పందించి ఏర్పాట్లలో నిమగ్నం కావాలన్నారు. లక్షల మంది పాద యాత్ర భక్తులు వచ్చే మార్గాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని మెడికల్ అధికారులను ఆదేశించారు.



## మధ్య తరగతి కోసం 7 సూత్రాల 'మేనిఫెస్టో'

న్యూఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ దేశంలోని మధ్య తరగతి ప్రజల కోసం ఏడు సూత్రాల 'మేనిఫెస్టో'ను బుధవారం ప్రకటించారు. వారిని వరుస ప్రభుత్వాలు అలక్ష్యం చేశాయని, వారు 'పన్ను ఉగ్రవాదం' బాధితులు అని ఆయన ఆరోపించారు. మధ్య తరగతి భారతీయ ఆర్థిక వ్యవస్థకు అసలైన 'సూపర్ పవర్' అని, కానీ వారు సుదీర్ఘ కాలంగా అలక్ష్యానికి గురయ్యారని, వారిని పన్ను వసూలు కోసం దోపిడి చేశారని కేజ్రీవాల్ ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు. మధ్య తరగతివారం ఆందోళనలను పరిహరించడం లక్షంగా ఏడు సూత్రాల ప్రణాళికను కేజ్రీవాల్ ప్రకటించారు. విద్యా బడ్జెట్‌ను ప్రస్తుత రెండు శాతం నుంచి పది శాతానికి పెంచడం, ప్రైవేట్ పాఠశాలల ఫీజులకు గరిష్ఠ పరిమితి విధించడం ఆ డిమాండ్లలో ఉన్నాయి. నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండేందుకు ఉన్నత విద్య కోసం సబ్సిడీలను, ఉపకార వేతనాలను కూడా ఆయన ప్రతిపాదించారు.ఆరోగ్య సేవల వ్యయం పెంచవలసిన అవసరం ఉందని ఆప్ చీఫ్ స్పష్టం చేస్తూ, ఆరోగ్య బీమా ప్రీమియంలపై పన్నులు తొలగించడంతో పాటు జిడిపిలో పది శాతం పెరుగుదలను సూచించారు. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ. 7 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచాలని కూడా కేజ్రీవాల్ పిలుపు ఇచ్చారు. అవి మధ్య తరగతిపై భారీగా ఆర్థిక భారం మోపుతున్నాయని ఆయన తెలిపారు.

# సంపాదకీయం

గురువారం 23-01-2025

## డాలర్ డ్రీమ్సేనా.....

అమెరికా 47వ అధ్యక్షుడిగా వైట్‌హౌస్‌లో అడుగుపెట్టిన డొనాల్డ్ ట్రంప్ తొలి రోజే పలు సంచలనాలకు తెరతీశారు. ఎన్నికల ప్రచార సమయంలో హామీ ఇచ్చినట్లుగా అక్రమ వలసలను అరికట్టడంతో పాటుగా పదుల సంఖ్యలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వీటిలో అత్యం త ప్రధానమైనది 'జన్మతః పౌరసత్వం'పై వేటు. దాదాపు వందేళ్లుగా అనుసరిస్తూ వస్తున్న ఈ విధానానికి ట్రంప్ స్వస్తి పలికారు.అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతల చేపట్టిన వెంటనే అక్రమ వలసలపై డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన లక్షల మంది విదేశీయులను ఆందోళనకు గురిచేస్తోంది. అమెరికాకు అక్రమంగా వచ్చినవారిని వెనక్కి పంపడం ఖాయమని ట్రంప్ చేసిన ప్రకటన వణికిస్తోంది. తాత్కాలిక వీసాలపై వచ్చినవారిదీ ఇదే పరిస్థితి. సరైన పత్రాల్లేకుండా అమెరికాలో నివసిస్తున్న విదేశీ పౌరుల సంఖ్య దాదాపు 1.40 కోట్లు ఉంటుందని అంచనా. వీరిలో సుమారు 7.25 లక్షల మంది భారతీయులే. మెక్సికో, ఎల్ సాల్వెడార్ పౌరుల తర్వాతి స్థానం మనోళ్లదే.ఈ నిర్ణయం ప్ర భావం అమెరికాలో ఉంటున్న లక్షలాదిమంది భారతీయులపై తీవ్ర ప్రభావం చూపించనుంది. అక్రమంగా అమెరికాలో ఉంటున్న వారితో పాటుగా విద్యార్థులు, టూరిస్టు, హెచ్1బీ లాంటి తాత్కాలిక వర్క్ వీసాలపై దే శంలో ఉంటున్న వారికి జన్మించే పిల్లలకు ఇకపై అమెరికా పౌరసత్వం ల భించదు. ఈ తరహా పౌరసత్వాన్ని ఏ దేశం కూడా ఇవ్వడం లేదని, తాముకూడా ఇచ్చేది లేదని ట్రంప్ స్పష్టం చేశారుతల్లిదండ్రుల్లో కనీసం ఒక్కరై నా అమెరికా పౌరసత్వం, శాశ్వత నివాసం, గ్రీన్‌కార్డు, అమెరికా మిలిటరీ సభ్యత్వం ఇలా ఏదైనా ఒక గుర్తింపు ఉంటేనే వారి పిల్లలకు పుట్టుకతో దే శ పౌరసత్వం ఇస్తామని తేల్చి చెప్పారు. అయితే అమెరికా మాత్రమే ఇలాంటి పౌరసత్వం ఇస్తున్నట్లు ట్రంప్ చెప్పిన దాంట్లో నిజం లేదు. ప్రపంచవ్యాప్తంగా 30కి పైగా దేశాలు ఇలా పౌరసత్వాన్ని ఇస్తున్నాయి. అమె రికాలో అంతర్యుద్ధం ముగిసిన మూడేళ్ల తర్వాత 1868లో ఆమోదించిన 14వ రాజ్యాంగ సవరణతో ఈ హక్కు లభించిందశరణార్థులుగా వచ్చిన నల్లజాతివారిని బానిసలుగా చూసే దుష్ట సంప్రదాయానికి ముగింపు పలకడానికి ఇది వీలు కల్పించింది. ఇప్పుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో ఇది రద్దు కానుంది. ఈ ఉత్తర్వు 30 రోజుల తర్వాతినుంచి అమలులోకి రానుంది. అయితే చట్టబద్ధంగా ఇది అమలు కావడం అసాధ్యమని నిపుణులు అంటున్నారు. ట్రంప్ ఉత్తర్వులను న్యాయస్థానాలు రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించే అవకాశం ఉందిఅమెరికా సుప్రీంకోర్టు సైతం జన్మతః పౌరసత్వాన్ని సమర్థించింది. ఆ అవకాశాలు లేకపోలేదని ట్రంప్ కూడా చెప్పడం గమనార్హం. అంతేకాదు ఉత్తర్వు అమలుకు రాజ్యాంగ సవరణ అవసరం. అమెరికా పార్లమెంటులోని ఉభయ సభలు మూడింట రెండు వంతుల మెజారిటీతో సవరణను ఆమోదించాలి. ఇది సుదీర్ఘ ప్రక్రియ. మరోవైపు ట్రంప్ నిర్ణయాన్ని న్యాయస్థానాల్లో సవాలు చేసేందుకు హక్కుల సంఘాలు సిద్ధమవుతున్నాయి.ఇదంతా అటుంచితే దీని ప్రభావం భారతీయులపై తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. 2024 నాటికి అమెరికాలో దాదాపు 54లక్షల మంది భారతీయులు ఉ న్నారు. దేశ జనాభాలో 1.47 శాతానికి ఇది సమానం. వీరిలో 34 శాతం మంది అమెరికాలో పుట్టిన వారు కాగా, మిగతా వా రంతా వలస వచ్చిన వారే. అందులో ఎక్కువమంది హెచ్1బీ వీసా కింద వచ్చిన వారే.వాస్తవానికి అమెరికా వెళ్లిన భారతీయుల్లో చాలామంది తమ పిల్లలకు అమెరికా పౌరసత్వం పొందేందుకు 'బర్త్ టూరిజం'ను అంటే పిల్లలకు జన్మనివ్వడం కోసమే అమెరికాకు వెళ్లడాన్ని ఒక మార్గంగా ఎంచుకొంటున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. మెక్సికో, చైనాలాంటి దేశాల వారూ ఇదే పద్ధతి అనురిస్తున్నారు. అందులో కొంత వాస్తవం లేకపోలేదు. ఎందుకంటే గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా అది దక్కాలంటే ఏళ్ల తరబడి వేచిచూడాలి.అందుకే తమ పిల్లలకు, తద్వారా తమ కూ అమెరికా పౌరసత్వం దక్కేందుకు ఈ మార్గాన్ని ఎంచుకొంటున్నారు. ఇప్పటికే ఇలా అమెరికాలో పుట్టిన పిల్లలు వేల సంఖ్యలో ఉ న్నారు. వీరు కూడా అమెరికాలోనే ఉండాలంటే చదువుతో పాటుగా అన్ని విషయాల్లో ను ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుంది.అలాగని కుటుంబాలు వేరుపడడం కూడా సాధ్యం కాదు. స్వదేశానికి తిరిగి వెళ్లడం ఒక్కటే మార్గం. ట్రంప్ కోరుకొంటున్నది కూడా అదే. అయితే దేశంలోని అన్ని వ్యవస్థలపైనా దీని ప్రభావం పడుతుందనేది నిపుణులు హెచ్చరిస్తున్నారు.అక్రమ వలసలను అడ్డుకునేందుకు సరిహద్దుల్లో ఎమర్జెన్సీ విధించి.. మరిన్ని బలగాలను మోహరిస్తామని ట్రంప్ ప్రకటించారు. చట్టవిరుద్ధంగా నివసిస్తున్న విదేశీ పౌరులను అందర్నీ గుర్తించి.. వారిని తిరిగి వారి వారి దేశాలకు పంపించేందుకు ట్రంప్ యంత్రాంగం చర్యలు మొదలుపెట్టింది. ఈ విషయంలో భారత ప్రభుత్వం కూడా ట్రంప్ సర్కారుతో కలిసి పనిచేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ట్రంప్ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండాలని మోదీ ప్రభుత్వం భావిస్తోందని.. ట్రంప్ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండాలని మోదీ ప్రభుత్వం భావిస్తోందని.. తత్ఫలితంగా వాణిజ్య యుద్ధాన్ని నివారించేందుకు, ట్రంప్‌నకు సహకరించేందుకు ఇది ముందస్తు ఆలోచన అని అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# సీసీ రోడ్లు నిర్మాణంలో నాణ్యత పాటించండి

### మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 22- సీసీ రోడ్ల నిర్మాణం డ్రైనేజీ పనులను నాణ్యత తో పనులు చేపట్టాలని మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్ పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలో బుధవారం మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్ వివిధ వార్డుల్లో పదకొండు చోట్ల సీసీ రోడ్ల డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టణాలలో , గ్రామాలలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు . ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని 37 వార్డు నందమూరి నగర్ మరియు 38 వార్డు వైయస్సార్ నగర్ లో నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్లకు మరియు డ్రైనేజీ నిర్మాణం పనులకు టెంకాయ కొట్టి వాటిని ప్రారంభించారు. అక్కడ ఉన్నటువంటి ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో పట్టణాలలో గాని గ్రామాలలో గాని అభివృద్ధి అన్నది కనిపించలేద న్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకనే పట్టణాలకు , గ్రామాలకు మహార్దశ





వచ్చిందని రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొస్తామని మంత్రి ఫరూక్ తెలిపారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీపడేదే లేదని నాణ్యతమైన నిర్మాణం జరగాలని కాంట్రాక్టర్లకు సూచించారు . అనంతరం ప్రజలు నుంచి తెలుసుకున్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు . నూతన రోడ్లు రావడంతో నందమూరి నగర్ ప్రజలు మరియు వైయస్సార్ నగర్ ప్రజలు మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా. మున్సిపల్ ఎమ్ ఈ గురప్పయాదవ్. డీఈ పవన్ కుమార్. ఎఇలు నందమూరి నగర్. మరియు వైస్ ఆర్ నగర్ టిడిపి పార్టీ ఇన్ చార్జ్ దేరెడ్డి శివనాగిరెడ్డి , నాయకులు తాటికొండ మహేష్ , మరాఠీ సూరి , నందం బాబురావు , మిద్దె చిన్న ఉసేని , కౌన్సిలర్లు కండే శ్యామ్ సుందర్ లాల్ , నాగార్జున , జైనాబి , శ్రీదేవి , మహబూబ్ వలి , మామిడి నాగరాజు కుమార్ , మాజీ కౌన్సిలర్ మామిడి ఉషారాణి , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో జిల్లా పోలీసులు

### - ముమ్మందు మంరింత స్ఫూర్తితో పనిచేయండి...


విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 22-నేడు ఆంధ్రప్రదేశ్ డీజీపీ శ్రీ ద్వారకా తిరుమలరావు గారు జిల్లా పోలీస్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో నేరాల పరిస్థితిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ముందుగా డీజీపీ ద్వారకా తిరుమలరావు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయానికి రాగానే కర్నూలు రేంజ్ కోయ ప్రవీణ్ జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లా సాయుధ బలగాలనుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సమీక్షా సమావేశంలో ముందుగా జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా నంద్యాల జిల్లాలో నేరాల నియంత్రణకు తీసుకున్న చర్యల గురించి డీజీపీ గారికి వివరించారు. ఈ సంధర్భంగా డీజీపీ మాట్లాడుతూ వివిధ రకాల నేరాల నియంత్రణలో పోలీసు అధికారులు తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని,నేరాల నియంత్రణలో పోలీసు అదికారులు వారి సిబ్బంది కృషి అభినందనీయమని ప్రశంసించారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా నేరాల సంఖ్య తగ్గిందన్నారు. ప్రస్తుతం నేరాలు అదుపులో ఉన్నాయన్నారు. ముఖ్యంగా పోలీస్ అధికారులు, సిబ్బంది సైబర్ నేరాలు,ముఖ్యమైన





కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని, నేరాల నియంత్రణకు ఎప్పటికప్పుడు పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు.నిబద్ధతగా పనిచేసి జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షించాలని ఆదేశించారు.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు అసాంఘిక శక్తులను అడ్డుకునేందుకు టెక్నాలజీని ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో డ్రోన్స్, సీసీ కెమెరాలు వాడుతున్నామన్నారు.నేరాలు జరిగే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన నేరస్తులను కనుగొనడం జరుగుతుందని మరియు జిల్లాలో ఫింగర్ ప్రింట్ యూనిట్ బలోపేతం చేయడం ద్వారా వివిధ రకాల కేసులలో నేరస్తులను కనుగొని కేసులను ఛేదించడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిజిపి గారితో పాటు కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా , అడిషనల్ ఎస్పీ చంద్రబాబు , నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్ , డీఎస్పీలు రవికుమార్,శ్రీనివాస్ జిల్లా ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# తెలంగాణలో కొనసాగుతున్న పెట్టుబడుల వేట




**రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు**
**ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని అంచనా**
**తెలంగాణ వృద్ధిలో ఈ డేటా సెంటర్ మరో మైలురాయి : ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు**

హైదరాబాద్,జనవరి22: తెలంగాణ ప్రభుత్వం దావోస్‌లో పెట్టుబడుల వేట కొనసాగిస్తోంది. ఇదివరకే యూనిలీవర్, హెచ్‌సీఎల్ లాంటి దిగ్గజ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. తాజాగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు కంట్రోల్ ఎస్ ముందుకొచ్చింది. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా రూ. 10 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు చేశారు. తెలంగాణలో అత్యాధునిక డేటాసెంటర్ క్లస్టర్‌ను నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ కంపెనీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు తెలంగాణ బృందంతో భేటీ అనంతరం సంతకం చేసింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వంతో ఈ ఒప్పందం కుదిరింది. ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఈ కంపెనీ రూ. 10,000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. ఓవరాల్ గా 400 మెగా వాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ రూపొందనుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని తెలంగాణ ప్రతినిధులు అంచనా వేశారు. ఈ సమావేశం అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కంట్రోల్ ఎస్ వారు నెలకొల్పనున్న ఈ డేటా సెంటర్ మరో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఐటీ సేవల సామర్థ్యం తెలంగాణలో పెరుగుఉందని, నగరంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని అన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటుతో తెలంగాణ ఐటీ సేవలలో మరింత వృద్ధి సాధిస్తాయని కంట్రోల్ ఎస్ సీఈవో శ్రీధర్ పిన్నపురెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి సాంకేతిక అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకోవటంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం చేసుకోవడంపై గర్వంగా ఉందన్నారు. యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు ప్రభుత్వంతో చర్చలు జరిపింది. వినియోగ వస్తువుల తయారీలో యూనిలీవర్‌కు మంచి పేరుంది. కామారెడ్డిలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుతో పాట్ను బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు యూనిలీవర్ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఆపై టెక్ దిగ్గజం హెచ్‌సీఎల్ సైతం హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకొచ్చింది. 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో పెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఈ సెంటర్ ఏర్పాటుతో 5000 మందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# గ్రామసభలను చూస్తే.. కాంగ్రెస్ ప్రజా పాలన తీరు ఏమిటో తెలిసిపోతోంది : కేటీఆర్

హైదరాబాద్ : గత సంవత్సర కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును దగ్గర నుంచి గమనిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. నిన్న, ఇవాళ్టి గ్రామసభలను చూస్తే కాంగ్రెస్ ప్రజాపాలన తీరు ఏమిటో తెలిసిపోతోందని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో సత్తుపల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ నేతలతో కేటీఆర్ సమావేశమై పలు అంశాలపై చర్చించారు.ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామ సభల్లో ప్రభుత్వాన్ని గ్యారంటీలపై నిలదీస్తున్నారని కేటీఆర్ తెలిపారు. గ్రామ సభలకు వేసిన టెంట్లను కూడా ప్రజలు కోపంతో పీకేస్తున్నారు. సత్తుపల్లిలో సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మంలో పువ్వాడ అజయ్ ఓడిపోవడంతో ఆ నియోజకవర్గ ప్రజలు ప్రజలు ఎంతో కోల్పోయారు. గ్రామాలు, పట్టణాల్లో కేసీఆర్ హాయంలో జరిగినన్నీ పనులు గతంలో ఎప్పుడూ జరగలేదు. మున్సిపాలిటీకి రూ. 50 లక్షలు కేటాయిస్తే గొప్ప అనుకునే పరిస్థితి ఉండేది.. కేసీఆర్ హయంలో ఆ పరిస్థితి మారి పల్లెలు, పట్టణాల్లో అభివృద్ధి జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు.భవిష్యత్ మనదే. అన్ని వర్గాలలో ఈ ప్రభుత్వంపై అసంతృప్తి ఉంది. సత్తుపల్లిలో మళ్ళీ ఎగిరేది గులాబీ జెండానే. మళ్ళీ కేసీఆర్‌ను సీఎంను చేసుకునే దాకా విశ్రమించకుండా పోరాడుదాం. ఉమ్మడి ఖమ్మంలో



మళ్ళీ బీఆర్ఎస్ విజయకేతనం ఎగురేస్తుంది.

# డివైడర్లు, గోడలపై పోస్టర్లు అంటించడంపై నిషేధం

వినుకొండ టౌన్ జనవరి 22 ( పట్టణములో గౌరవ ఎమ్మెల్యే జి వి ఆంజనేయులు గారి ఆదేశాల మేరకు మునిసిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ రోజువారీ పర్యటనల్లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని డివైడర్లు మరియు గోడలపై సినిమా పోస్టర్లు, మతపరమైన పోస్టర్లు మరియు వ్యాపార ప్రకటనల పోస్టర్లను అతికించకుండా పౌరులకు , వ్యాపార యజమానులకు మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ విజ్ఞప్తి చేశారు.ఎక్కడ పడితే అక్కడ పోస్టర్లు అంటించడం వల్ల పట్టణం యొక్క విజువల్ అప్పీరెన్స్ మరియు పరిశుభ్రత దెబ్బతింటుందని,ఆకర్షణీయమైన పోస్టర్స్ చూస్తూ వాహనదారుల దృష్టి మరలడం వల్ల ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని , గోడలకు అతికించిన పోస్టర్స్ పశువులు తినడం వల్ల పశువులు అనారోగ్యం బారిన పడటం వంటి కారణముల రీత్యా పోస్టర్స్ ని అతికిం చకుండా మున్సిపాలి టీ గుర్తించిన అధీకృత స్థలములలో డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో స్థానిక వార్తాపత్రికలు మరియు మ్యాగజైన్లలో ప్రచారాలను నిర్వహించుకోవలెనని తెలియజేశారు.



# ఎందుకీ డిప్యూటీ సీఎం అంశం

విజయవాడ, జనవరి 22, మంత్రి నారా లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలంటూ ఇటీవల వరుసగా టీడీపీ నేతలు గొంతు విప్పుతున్నారు. ఏపీలో టీడీపీ-బీజేపీ- జనసేనల కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఆర్నెల్లు పూర్తయ్యాయి. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎంగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఉన్నారు. మంత్రి వర్గంలో మూడు పార్టీల నేతలు ఉన్నారు. ఈ క్రమంలో గత నాలుగైదు రోజులుగా మంత్రి నారా లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలనే డిమాండ్ అనూహ్యంగా తెరపైకి వచ్చింది.నారా లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలనే డిమాండ్ ఇప్పటికిప్పుడు అనూహ్యంగా పుట్టుకొచ్చిందా, దీనికి వేరే కారణాలు ఉన్నాయా అనే చర్చ రాజకీయ పార్టీల్లో జోరుగా సాగుతోంది. సమయం, సందర్భం లేకుండా ఎందుకు లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలనే డిమాండ్‌ను టీడీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు భుజానికి ఎత్తుకున్నారనే సందేహాలు అందరిలోను ఉన్నాయి.టీడీపీ నేతల డిమాండ్లు వ్యూహాత్మకంగా చేసినవేననే అనుమానాలు కూడా ఇతర పార్టీల్లో ఉన్నాయి. ఈ క్రమంలో ఈ డిమాండ్ల వెనుక ఇతర కారణాలపై కూడా రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.ఈ వివాదానికి అసలు కారణం తిరుమలలో వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనగా తెలుస్తోంది. వైకుంఠ ఏకాదశి దర్శనం టోకెన్ల జారీ సందర్భంగా తిరుపతిలోని బైరాగిపట్టెడలో ఉన్న రామానాయుడు స్కూల్ సమీపంలోని పద్మావతి పార్క్‌లో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు జనవరి 8వ తేదీన ప్రాణాలు కోల్పోయారు.ఈ ఘటన జరిగిన మర్నాడు సీఎం చంద్రబాబు ప్రమాద స్థలాన్ని సందర్శించారు. ముఖ్యమంత్రి బాధితుల్ని పరామర్శించిన తర్వాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా ఘటనా స్థలాన్ని సందర్శించి బాధితుల్ని పరామర్శించారు. సాధారణంగా ముఖ?యమంత్రి పర్యటన తర్వాత ఇతర మంత్రులు విడిగా పర్యటించాల్సిన అవసరం ఉండదు. సీఎం పర్యటనలో వైద్య శాఖ మంత్రి సత్యకుమార్, బీజేపీ నేతలు కూడా పాల్గొన్నారు. ఘటన జరిగిన తర్వాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వచ్చే వరకు జనసేన ముఖ్య నేతలు ప్రమాదం జరిగిన ప్రాంతానికి రాలేదు.దర్శనం టోకెన్లు 9వ తేదీ గురువారం తెల్లవారుజామున జారీ చేయాల్సి ఉండగా బుధవారం ఉదయం నుంచి కౌంటర్ల వద్దకు భారీగా జనం చేరుకున్నారు. రామానాయుడు హైస్కూల్ జాతీయ రహదారికి దగ్గర్లో ఉండటంతో ఎక్కువ మంది టోకెన్ల కోసం అక్కడికే వచ్చారు. వారందర్నీ స్కూల్ దగ్గర్లో ఉన్న పార్కులోకి పంపి తాళాలు వేశారు. రాత్రి 8.40 గంటల సమయంలో ఓ మహిళ అస్వస్థతకు గురి కావడంతో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఆమెను బయటకు తీసుకు రావడానికి గేటు తీశారు. అప్పటికే పార్కులో సామర్థ్యానికి మించి జనం ఉన్నారు.సరిగ్గా అదే సమయంలో పార్కులోకి మరో 50మందిని అనుమతించారు. ఓ రాజకీయ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకుడు ఒత్తిడి చేయడంతో వారిని లోపలకు పంపారు. గేట్లు తీయడంతో క్యూ లైన్లలోకి వదులుతున్నారని వెనుక ఉన్నవారు భావించారు. దీంతో ఒక్కసారిగా అలజడి చెలరేగింది. అప్పటికే ఉదయం నుంచి తిండితిప్పలు లేకుండా ఉన్న జనం బయటకు వెళ్లేందుకు ముందుకు పరుగులు తీశారు. ఇదంతా కూటమి పార్టీల్లోని ఓ చోటా నాయకుడి నిర్వాకం వల్ల జరిగిందని ఘటన జరిగిన రోజే పోలీసులు ప్రభుత్వానికి స్పష్టం చేశారు.తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడంతో ప్రభుత్వం ఆత్మరక్షణలో పడింది. పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో దిద్దుబాటు చర్యలు చేపట్టాల్సి వచ్చింది. అదే సమయంలో కూటమి ప్రభుత్వంలో ఉన్న పవన్ కళ్యాణ్ బాధితుల పరామర్శ సందర్భంగా చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టేశాయి. టీటీడీ ఛైర్మన్‌తో పాటు అందరూ క్షమాపణలు చెప్పాలని పవన్ ఏ ఉద్దేశంతో చేసినా అంతిమంగా ప్రభుత్వానికి మాత్రం విమర్శలు తప్పలేదు. పోలీసుల్ని, టీటీడీని బాధ్యుల్ని చేస్తూ పవన్ వ్యవహరించిన తీరు టీడీపీ నేతల్లో చాలామందికి రుచించలేదుతిరుపతిలో తొక్కిసలాట ఘటనకు కారణాలు స్పష్టంగా తెలిసినా పవన్ డిమాండ్‌తో తిరుపతి ఎస్పీని ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ నిర్ణయం వైసీపీకి బాగా ఊరటనిచ్చింది. తిరుపతి ఎస్పీ ముఖ్యమంత్రికి సన్నిహితుడని వైసీపీ పలుమార్లు విమర్శలు గుప్పించింది. పవన్ డిమాండ్ కారణంగా ఎస్పీ సుబ్బారాయుడును ప్రభుత్వం బదిలీ చేసింది. పొత్తు ధర్మం కోసం చంద్రబాబు సర్దుకుపోతున్నా జనసేన నుంచి తగిన సహకారం లేదనే భావన టీడీపీలో ఉంది. జనసేన తరపున తీసుకునే ఏ నిర్ణయానికైనా చంద్రబాబు సంపూర్ణంగా సహకరిస్తున్నారని ఈ క్రమంలో అనవసర రాద్ధాంతం దేనికనే వాదన టీడీపీ చేస్తోంది.పవన్ కళ్యాణ్ ఇటీవల కర్నూలు జిల్లాలో గ్రీన్ కో సంస్థ నిర్మిస్తోన్న పవర్ ప్లాంటును సందర్శించారు. అటవీ పర్యావరణ మంత్రిగా ఉన్న పవన్ కర్నూలు జిల్లాలో నిర్మిస్తోన్న పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని సందర్శించారు. ఈ పర్యటన తర్వాతే టీడీపీ వైఖరిలో మార్పు వచ్చిందని జనసేన అనుమానిస్తోంది. డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కళ్యాణ్ పర్యటనలపై టీడీపీకి అభ్యంతరం ఉండాల్సిన అవసరం ఏముందనేది ఆ పార్టీ వాదనగా ఉంది.కూటమి పార్టీల తరపున నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో కూడా జనసేన కార్యకర్తలు పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి సీఎం సీఎం అంటూ చేస్తోన్న నినాదాలు కూడా టీడీపీలో అసంతృప్తికి కారణం అయ్యాయి. సమయం సందర్భం లేకుండా చేస్తోన్న ఈ నినాదాలపై పవన్ కూడా బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నినాదాలు కూడా ఉద్దేశ పూర్వకంగా జరుగుతున్నవనే అనుమానాలు టీడీపీలో ఉన్నాయి.మరోవైపు డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కళ్యాణ్ కంటే నారా లోకేష్ ఎక్కువ అధికారాన్ని అనుభవిస్తున్నారనే భావన జనసేనలో ఉంది. కూటమి ప్రభుత్వంలో ఏ శాఖలో ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్నా అంతిమంగా నారా లోకేష్ అనుమతి పొందాలనే క్లారిటీ టీడీపీ మంత్రులకు స్పష్టత ఉంది. ఇది జనసేన వర్గాలకు రుచించడం లేదు. పేరుకు డిప్యూటీ సీఎం అయినా లోకేష్ వద్దే ఎక్కువ అధికారం ఉందని జనసేన భావిస్తోంది.పవన్ కళ్యాణ్ ఇటీవల సోదరుడు నాగబాబును మంత్రి వర్గంలో తీసుకోవాలనే డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు.నాగబాబు రాజ్యసభకు పంపాలని ప్రయత్నించినా మూడింటిలో ఒక స్థానం బీజేపీకి ఇవ్వడంతో జనసేనకు అవకాశం దక్కలేదు. 21 మంది ఎమ్మెల్యేలు ఉన్న జనసేన పార్టీలో పవన్‌కు సీఎం పదవి, నాగబాబుకు మంత్రి పదవి వంటి డిమాండ్లు చేస్తే 135మంది ఎమ్మెల్యేలు ఉన్న పార్టీలో లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలని అడిగితే తప్పేంటనే వాదన టీడీపీ వర్గాలు చేస్తున్నాయి. అదే సమయంలో జనసేనలో ఒక కులానికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం కూడా చర్చనీయాంశంగా మారింది. మంత్రి పదవులు, ఎంపీలు, ఎమ్మెల్సీ అవకాశం, పిఏసీ ఛైర్మన్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్ వంటి పదవులు పవన్ చెప్పిన వారికే ఇచ్చారని టీడీపీ గుర్తు చేస్తోంది. నాగబాబుకు మంత్రి పదవి విషయంలో కూడా ఎలాంటి పేచీ పెట్టలేదని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.లోకేష్‌ను టీడీపీతో చంద్రబాబు రాజకీయ వారసత్వాన్ని అందించే క్రమంలో తాజా డిమాండ్లు పుట్టుకొచ్చాయి. చంద్రబాబు తర్వాత ఆ పగ్గాలు నారా లోకేష్‌కు దక్కాలని టీడీపీ భావిస్తోంది. అదే సమయంలో ఏపీలో శాశ్వత రాజకీయ భవిష్యత్తు కోసం జనసేన ప్రయత్నాలు చేస్తోంది. పవన్ కళ్యాణ్ ముఖ?యమంత్రి అయ్యేందుకు ఏ అవకాశాన్ని జారవిడుచుకోకూడదని జనసేన భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో రెండు కులాలకు పరిమితమైన అధికార పగ్గాలను ఎప్పటికైనా దక్కించుకోవాలనే అకాంక్ష జనసేనలో బలంగా ఉంది.ప్రస్తుతం చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వానికి ఎలాంటి ఢోకా లేదు.

## పిఠాపురం నుంచే మొదలవుతోందా...

కాకినాడ, జనవరి 22, మొన్నటి సాధారణ ఎన్నికల నాటినుంచి స్పెషల్ ఫోకస్ ఉన్న నియోజకవర్గం కాకినాడ జిల్లాలోని పిఠాపురం. ఎందుకంటే ఇక్కడ నుంచే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా పోటీ చేశారు. భారీ మెజార్టీతో గెలిచి కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించారు.. పిఠాపురం నియోజకవర్గం ఫేమస్ కావడానికి కలగడానికి ఇది ఒక కారణమైతే.. నియోజకవర్గంలో మంచి పట్టున్న ఎస్వీఎస్ఎన్ వర్మ తన సీటును త్యాగం చేసి మరీ పవన్ కళ్యాణ్‌ను ఆహ్వానించి, అన్నీ తానై గెలుపులో కీలకంగా వ్యవహరించారు.ఇప్పుడు ఏపీ డిప్యూటీ సీఎంగా లోకేష్ అర్హుడు, ఆయనకు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని గత కొన్ని రోజులుగా వస్తోన్న డిమాండ్‌తోపాటు సోషల్ మీడియాలో కూడా ఈ డిమాండ్ ఎక్కువ అయింది. ఉభయగోదావరి జిల్లాల నుంచి మొట్టమొదటిగా వర్మ స్పందించారు. మంత్రి లోకేష్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వడం తప్పేంటని ప్రశ్నిస్తూనే ఆయా పార్టీల కార్యకర్తల మనోభావాలు వారికి ఉంటాయని, వాటిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ఆ పార్టీలకు ఉంటుందన్నారు.. మంత్రి లోకేష్‌కు డిప్యూటీ పదవి ఇవ్వాలన్న డిమాండ్ ఎందుకు సరైనదేనో వివరిస్తూ కొన్ని ఉదాహరణలు కూడా చెప్పారు. దీంతో వర్మ వ్యాఖ్యలకు ఒక్కసారిగా ప్రాధాన్యత లభించింది..పిఠాపురం టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న వర్మ తన సీటును త్యాగం చేసి ఇచ్చారన్న సానుభూతి నియోజకవర్గంలోనే కాదు జిల్లాలో కూడా ఉంది.. ఆయన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు కూడా అంతే సహకారం అందిస్తున్నారు.. అయితే ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఉన్న డిప్యూటీ సీఎం హోదా సరిసమానంగా టీడీపీ జాతీయ కార్యదర్శి లోకేష్‌కు డిప్యూటీ సీఎం ఇవ్వాలన్న డిమాండ్‌ను ప్రెస్‌మీట్ ద్వారా వర్మ చెప్పడం రాష్ట్ర వ్యాప్తంగా ఇది హాట్ టాపిక్‌గా మారింది. ప్రతీ పార్టీకు వారి లెక్కలు వారికుంటాయి.. జగన్ ఓడిపోయినా ఆయన్ను ఆ పార్టీ కార్యకర్తలు సీఎం సీఎం అంటున్నారు.. జనసేన కార్యకర్తలు పవన్ కళ్యాణ్‌ను సీఎం సీఎం అంటున్నారు.. అంటే ఇక్కడ ఎవరి పార్టీ వారికి అభిమానం వారికి ఉన్నట్లు గుర్తించాలి..సరిగ్గా ఇలాగే లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలన్న కోరిక టీడీపీ శ్రేణులకు ఉంటుంది.. లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయడమంటే మరొకరిని తక్కువ చేయడం అని ఎందుకు అనుకోవాలని వర్మ ప్రశ్నించారు. పార్టీ మనుగడ, ధైర్యం కోసం లోకేష్‌ను మంచి హోదాలో చూడాలనుకోవడంలో తప్పులేదన్నారు. ఏ ప్రాంతీయ పార్టీకు లేని కోటి సభ్యత్వాలు కలిగిన పార్టీ టీడీపీ అన్నారు వర్మ. దీనికి ముఖ్య కారకుడు లోకేష్ అని, చాలా ప్రాంతాలనుంచి లోకేష్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని కోరుతున్నారు. వాళ్లే కాదు తాను కూడా మద్దతు ఇస్తున్నానని, ఎందుకంటే టీడీపీ శకం ముగిసిందనే ప్రచారం నుంచి యువగళం పేరుతో మూడు వేల కిలోమీటర్లు నడిచి ప్రతీ కార్యకర్తలో జోష్ నింపిన ఘనత లోకేష్‌కే చెల్లుతుందన్నారు. దీనిపై ఎలాంటి వక్రభాష్యాలు, అపోహలకు పోవాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు వర్మ.. ఏదిఏమైనా పిఠాపురం నుంచే ఏపీ డిప్యూటీ సీఎం పదవివైపుగా లోకేష్ అడుగులు పడుతోందని ఉమ్మడి జిల్లాలోని టీడీపీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తంచేస్తున్నారు..

## హోమ్ కు పరిమితమైన మాజీ హోమ్ మంత్రులు

గుంటూరు, జనవరి 22, వైసీపీ అధికారాన్ని కోల్పోయిన వెంటనే చాలా మంది రాజకీయంగా కనుమరుగవుతున్నారు. గత ఎనిమిది నెలలుగా వారు కన్పించడం మానేశారు. పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పదవులు అనుభవించిన వారు పవర్ పోగానే పెదవులను మూసివేశారు. నాడు అధికార దర్పాన్ని ప్రదర్శించిన నేతలు నేడు చూద్దామన్నా కనిపించడం లేదు. అంటే అధికారంలో ఉంటేనే కనిపించే నేతలు పార్టీలో ఎక్కువ మంది ఉన్నారని దీన్ని బట్టి పార్టీ నాయకత్వానికి ఈపాటికే అర్థమయి ఉండాలి. కొందరు నేతలు పార్టీని వీడి వెళుతుండగా, వీరు పార్టీలో ఉన్నారా? లేరా? అన్న అనుమానం కూడా కలిగేలా వ్యవహరిస్తున్నారు. పార్టీ కార్యకర్తలకు కూడా అందుబాటులో లేకుండా పోయారు. నియోజకవర్గం మార్చడంతో. అటువంటి వారిలో గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఇద్దరు మహిళలు హోం మంత్రులుగా పనిచేశారు. వారు గత ఎనిమిది నెలలుగా కనిపించడం మానేశారు. ఒకరు తొలిసారి హోంమంత్రి అయిన మేకతోటి సుచరిత. ఈమె గుంటూరు జిల్లా పత్తిపాడు నియోజకవర్గం నుంచి గెలిచి జగన్ తొలి కేబినెట్ లో హోం మంత్రి అయ్యారు. హోం మంత్రిగా దాదాపు రెండున్నరేళ్లు యాక్టివ్ గానే ఉన్నారు. అయితే విస్తరణలో ఈమె పదవి కోల్పోయారు. అప్పటి నుంచి మేకతోటి సుచరిత కామ్ అయిపోయారు. పెద్దగా కనిపించడం లేదు. మొన్నటి ఎన్నికల్లో మేకతోటి సుచరితను తాడికొండ ఎమ్మెల్యేగా పోటీ చేయించారు. అయితే అక్కడ ఓటమి పాలయ్యారు. జిల్లా పార్టీలో కూడా ఆమె యాక్టివ్ గా లేరు. ఆమె ఎక్కడ ఉన్నారన్నది పార్టీ నేతలకు కూడా అర్థం కావడం లేదు. ఇక జగన్ కేబినెట్ లో ఐదేళ్ల పాటు మంత్రిగా పనిచేసిన మరో నేత తానేటి వనిత. ఆమె రెండో విడత మంత్రివర్గ విస్తరణలో హోం మంత్రిగా జగన్ బాధ్యతలను అప్పగించారు. ఐదేళ్ల పాటు మంత్రిగా పనిచేసిన తానేటి వనిత ఎన్నికల ఫలితాల తర్వాత మాత్రం అదృశ్యమయ్యారు. మొన్నటి ఎన్నికల్లో తానేటి వనితను గోపాలపురం నియోజకవర్గం నుంచి పోటీ చేయించారు. అయితే కూటమి ప్రభంజనంలో తానేటి వనిత కూడా ఓటమి పాలయ్యారు. నాటి నుంచి నేటి వరకూ ఆమె కనిపించడం లేదని క్యాడర్ అధినాయకత్వానికి ఫిర్యాదు చేస్తుంది. అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి ఓటమి పాలయ్యాక పార్టీని పట్టించుకోకపోవడం ఏంటన్న ప్రశ్న తలెత్తుతుంది. వాగ్దాటి ఉన్నా... ఇద్దరు మహిళ నేతలకు మంచి వాగ్దాటి ఉంది. ఇద్దరినీ తమ సొంత నియోజకవర్గాలను మార్చినందుకే అసంతృప్తిగా ఉన్నారా? అన్న అనుమానం వ్యక్తమవుతుంది. అయితే తిరిగి వారి పాత నియోజకవర్గాలకు ఇన్ ఛార్జులుగా నియమిస్తే యాక్టివ్ అయ్యే అవకాశాలు లేకపోలేదు అంటున్నారు. కానీ ఇద్దరు మహిళ నేతలు కనీసం అధికార పార్టీపై విమర్శలు చేయడానికి కూడా ముందుకు రావడం లేదంటే పార్టీపై అసంతృప్తి ఏ స్థాయిలో ఉందో అర్థంచేసుకోవచ్చు. ఇద్దరూ ఇక రాజకీయాలనుంచి తప్పుకున్నట్లా? లేక ఎన్నికల సమయానికి మళ్లీ ముందుకొచ్చి టిక్కెట్ తమకే కావాలని పట్టుబడతారా? అన్నది వేరి చూడాలి. కానీ వీరిద్దరి విషయం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది.

## ప్రారంభమైందా... ముగిసిందా...

విజయవాడ, జనవరి 22, ఏపీలో ఇటీవల మంత్రి నారా లోకేష్ పేరు మార్మోగింది. లోకేష్ కు డిప్యూటీ సీఎం పోస్టు ఇవ్వాల్సిందేనని పలువురు టీడీపీ అగ్ర నేతల నుండి నాయకుల వరకు తమ వాణి వినిపించారు. ముందు మహాసేన రాజేష్, ఆ తర్వాత కడప టీడీపీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ భరత్, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, ఇలా ఒకరి తర్వాత ఒకరు లోకేష్ కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని గళమెత్తారు. అంతేకాదు సోషల్ మీడియాలో టీడీపీ వర్సెస్ జనసేన కామెంట్స్ మార్మోగిందిలోకేష్ కు డిప్యూటీ సీఎం, పవన్ కు సీఎం పోస్టు ఖరారైందని పలువురు జనసేన నాయకులు పోస్టులు కూడ పెట్టారు. ఈ దశలోనే తిరుపతికి చెందిన జనసేన లీడర్ కిరణ్ రాయల్ నేరుగా సీఎం పదవి పవన్ కు ఇవ్వాలని కరాఖండిగా చెప్పారు. పలు డిబేట్ లలో కూడ ఇదే వాణి వినిపించారు కిరణ్. ఇలా టీడీపీలో కొందరు, జనసేనలో కొందరు అదేపనిగా విమర్శల జోరు సాగించారు. ఇలాంటి పరిస్థితిని ఇప్పుడే సద్దుమణిగించకుంటే, భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని భావించారో ఏమో కానీ, టీడీపీ అధినాయకత్వం దీనిపై స్పందించింది. లోకేష్ కు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చే ఊహాగానాలు అబద్ధమని, ఎవరైనా ఈ విషయంపై మాట్లాడితే చర్యలు తప్పవంటూ క్యాడర్ కు హెచ్చరించింది. టీడీపీ ఇలా ప్రకటన ఇచ్చిన మరుసటి రోజు జనసేన కూడ ఇదే తరహా హెచ్చరికలు జారీ చేసింది. డిప్యూటీ సీఎం అంశంపై ఎవరూ స్పందించవద్దని, ఈ అంశంపై మీడియా ముందు గానీ, సోషల్ మీడియాలో గానీ స్పందించవద్దంటూ జనసేన కేంద్ర కార్యాలయం ప్రకటన ఇచ్చింది. మొత్తం మీద అటు టీడీపీ, ఇటు జనసేన పార్టీలు చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు ఉందని పొలిటికల్ టాక్. మొదట ఈ టాక్ వినిపించినప్పుడే సద్దుమనిగించి ఉంటే నేడు ఇలాంటి పరిస్థితి ఉండదని రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు. ఇక టీడీపీకి కౌంటర్ గా జనసేన సీఎం నినాదం తెరపైకి తెస్తో?ంది. లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలని తెలుగు తమ్ముళ్లు డిమాండ్ చేస్తుంటే.. పవన్‌కళ్యాణ్‌ను సీఎంగా చూడాలనే కోరిక ఉన్నట్లు జనసేనికులు ప్రకటనలు చేస్తున్నారు.. సమయం సందర్భంగా లేకుండా మొదలైన ఈ రచ్చ ఏపీ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. టీడీపీలో కీలక పదవుల్లో ఉన్న నేతలు, ఎమ్మెల్యే, మాజీలు లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలని డిమాండ్ చేస్తూ కూటమిలో కొత్త చర్చకు తెరలేపుతున్నారు. మాజీ మంత్రి, నాలుగు సార్లు ఎమ్మెల్యే అయిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి లాంటి నేతలు కూడా అదే డిమండ్ చేస్తుండటం విచిత్రంగా తయారైంది.మంత్రి పదవిపై సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చాలా ఆశలు పెట్టుకున్నారు. ఇవే తన చివరి ఎన్నికలంటున్న ఆయన మంత్రిగానే పొలిటికల్ రిటైర్‌మెంట్ తీసుకుంటానని భావించారంట. అయితే పార్టీ భవిష్యత్తు అవసరాల కోసం చంద్రబాబు కొత్తవారికి, యువతకు మంత్రివర్గంలో పెద్దపీట వేసి పార్టీలోని సీనియర్లను పక్కన పెట్టేశారు. ఆ ఫ్రస్టేషన్‌లోఉన్న ఎలాగైనా పార్టీ అధిష్టానం దగ్గర మంచి మార్కులు కొట్టేసి.. ఏదో ఒక పదవి దక్కించుకోవడానికే ఇలాంటి పోస్టులు పెడుతున్నారంట. కడప జిల్లాలో ఎన్టీఆర్ వర్ధంతి సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమక్షంలోనే టీడీపీ పొలిట్ బ్యూరో మెంబర్ రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలోనే ఆ డిమాండ్ వినిపించి చర్చకు తెరలేపారు.కడపలో వైసీపీ కంచుకోటను బద్దలు గొట్టి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధవీరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆమెకు మంత్రి పదవి వస్తుందని వారి వర్గం చాలా ఆశలు పెట్టుకుంది. అయితే ఆమెకు ఆ ఛాన్స్ దక్కలేదు. రాష్ట్రంలో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉండటం, దాని భర్తీ సందర్భంగా కొందరు మంత్రులను మారుస్తారన్న ప్రచరం జరుగుతుంది. ఎలాగూ కొత్త వారికే టీడీపీ పెద్దపీట వేస్తుంది కాబట్టి, మొదటి సారి గెలిచిన మాధవిరెడ్డికి కేబినెట్ బెర్త్ దక్కుతుందన్న ఆశతో శ్రీనివాసరెడ్డి సరికొత్త డిమాండ్‌తో లోకేష్ దృష్టిలో పడే ప్రయత్నం చేశారన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. శ్రీనివాసరెడ్డి వాయిస్ వినిపించిన మరుసటి రోజే పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలని ప్రతిపాదించారు. లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలని టీడీపీ శ్రేణులు?డిమాండ్ చేయడంలో తప్పేముందని వర్మ ప్రశ్నించారు.ఎవరి లెక్కలు ఎలా ఉన్నా పిఠాపురంలో పవన్‌కళ్యాణ్ కోసం సీటు త్యాగం చేసిన వర్మ ఎమ్మెల్సీ పదవిపై చాలా ఆశలు పెట్టుకున్నారు. అయితే మొదటి టర్మ్‌లో ఆయనకు అవకాశం దక్కలేదు. వైసీపీ నుంచి వచ్చిన సీ. రామచంద్రయ్య వంటి వారికి ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టిన చంద్రబాబు.. ఎందుకనో వర్మకు మాత్రం అవకాశం ఇవ్వలేదు. ఆ క్రమంలో చట్ట సభలో అడుగుపెట్టాలని తహతహలాడుతున్న వర్మ .. తాను లైన్‌లో ఉన్నానని లోకేష్‌కు గుర్తు చేయడానికే డిప్యూటీ సీఎం మంత్రం పఠిస్తున్నారన్న సెటైర్లు వినిపిస్తున్నాయి.ఆ డిమాండ్‌పై రాజమండ్రి ఎమ్మెల్చే ఆదిరెడ్డి వాసు తనదైన స్టైల్లో స్పందించారు. నారా లోకేష్ కు డిప్యూటీ సీఎం మాత్రమే కాదు.. సీఎం అవ్వాలని వ్యక్తిగతంగా కోరుకుంటున్నాని టీడీపీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వ్యాఖ్యానించారు. అలానే పవన్ కళ్యాణ్ కు ముఖ్యమంత్రి పదవి ఇచ్చినా స్వాగతిస్తానని స్పష్టం చేశారు. ఎన్డీఏ కూటమిలో ఎవరికి ఏ స్థానం ఇవ్వాలో పెద్దలు నిర్ణయిస్తారని .. వర్మ లేదా తమ పార్టీలో ఇంకెవరైనా చెప్పినా వారి వ్యక్తిగత అభిప్రాయమే అని తేల్చి చెప్పారు. ఎన్డీఏ కూటమిలో అందరూ బాగానే ఉన్నారని.. వైసీపీ పిల్ల సైకోలు చిచ్చు పెట్టాలని చూస్తున్నారని చురకలు అంటించారు.మంత్రి నారా లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలంటున్న టీడీపీ నేతల డిమాండ్‌పై జనసేన అధికార ప్రతినిధి కిరణ్ రాయల్ స్పందించారు. నారా లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేసుకోవాలని టీడీపీ వాళ్లకు ఉంటే.. పవన్ కల్యాణ్‌ను సీఎం చేసుకోవాలనే కోరిక మాకూ ఉంటుందన్నారు. ఎన్నికలకు ముందు చేసుకున్న ఒప్పందం ప్రకారం ముందుకు వెళ్లాలి? అలా వెళ్తేనే అందరికీ మంచిది అంటూ .. వైసీపీ చేతికి అనవసరంగా అస్త్రాలు అందించవద్దని సూచించారు.ఆదిరెడ్డి వాసు, కిరణ్ రాయల్ పొత్తు ధర్మాన్ని గౌరవిస్తూ ఇచ్చిన స్టేట్‌మెంట్లపై తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్క పవన్‌కళ్యాణని లోకేష్ తన అన్న లాంటి వాడని గౌరవిస్తూ, ఆయనకు పాదాభివందనం చేసి పెద్దరికాన్ని గౌరవిస్తున్నారు. మరోవైపు చంద్రబాబు సైతం ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం చెప్పింది జరగాల్సిందే అన్నట్లు ఆయనకు వాల్యూ ఇస్తున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్, ఏపీలో వైసీపీలు పాలించినప్పుడు ఒకరికి నలుగురు డిప్యూటీ సీఎంలు ఉండేవారు. అయితే కూటమి ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదు. రెండో డిప్యూటీ సీఎం అన్న ప్రస్తావనే కనిపించదు.

## సీనియర్లకు చెక్ పెట్టినట్టేనా

ఒంగోలు, జనవరి 22,వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత దాదాపు ఏడు నెలల నుంచి నిస్తేజంగా కనిపిస్తుంది. ఇంత దారుణమైన ఓటమిని చవి చూడటంతో నేతల నుంచి కార్యకర్తల వరకూ ఎవరూ జీర్ణించుకోలేకపోయారు. ఓటమి సంభవించినా కేవలం పదకొండు సీట్లకే తాము పరిమితమవుతామని వారు ఊహించలేదు. దీంతో పార్టీలో ఉండటం వేస్ట్ అన్న అభిప్రాయానికి వచ్చి నేతలు వెళ్లిపోతున్నారు. కీలకమైన నేతలు, జగన్ వారిపై నమ్మకం ఉంచి టిక్కెట్లు ఇచ్చిన వారు, మంత్రిపదవులు కట్టబెట్టిన వారు కూడా రాజీనామా చేశారు. ఒక్కొక్కరుగా వెళ్లిపోతున్నా ఉన్నవారితో పార్టీని మరింత బలోపేతం చేయాలని జగన్ భావించి త్వరలోనే తాను రాష్ట్ర వ్యాప్త పర్యటనకు వస్తానని ప్రకటించారు అంతే కాదు కొత్త నాయకత్వానికి పగ్గాలు అప్పగించాలని కూడా జగన్ భావిస్తున్నారు సీనియర్ నాయకులైతే రాజకీయాల్లో విలువలు లేకుండా వ్యవహరిస్తారన్న నమ్మకంతో జగన్ ఉన్నారని తెలిసింది. వారు అధికారం ఉంటేనే పక్కన ఉంటారని, దాదాపు 80 శాతం మంది సీనియర్ నేతలు అధికారం కోల్పోయిన వెంటనే పార్టీకి దూరమవుతారని కూడా భావించి కొత్త నాయకత్వానికి నియోజకవర్గ పగ్గాలు అప్పగించాలని చూస్తున్నారు. ఇందుకోసం నియోజకవర్గాల వారీగా కొత్త నాయకత్వం కోసం వెదుకులాటను జగన్ అండ్ టీం ప్రారంభించినట్లు వార్తలు అందుతున్నాయి. తన రాష్ట్ర పర్యటనలో కాకపోయినా తర్వాత అయినా వారిని నియోజకవర్గ ఇన్ ఛార్జిగా నియమించి ఇప్పటి నుంచే వారిని జనంలోకి పంపి అందరికీ పరిచయం చేయాలన్న యోచనలో వైసీపీ అధినేత ఉన్నట్లు తెలిసింది. నూతన నాయకత్వం, ఇఉంటారని జగన్ భావించడమే ఇ అందుకే ఏడు నెలల్లోనే అధికార పార్టీ అయిన కూటమి ప్రభుత్వంపై పోరుకు సిద్ధమయ్యారు. తాను లేకపోయినా నాయకత్వం ఎలా ఉందో పరిశీలినకు తనకు ఉపయోగపడుతుందని భావించి కార్యక్రమాలకు తెరదీశారంటున్నారు.

## క్యాట్ ఒలంపియాడ్ పరీక్షల ఫలితాలలో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు




విభారేన్యూస్ నందికొట్కూరు నందికొట్కూరు శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆలిండియా ఒలంపియాడ్(నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్) పరీక్ష నందు ప్రతిభ చాటినట్లు పాఠశాలప్రధానోపాధ్యాయురాలుదీప,డీన్ఉమామహేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒలంపియాడ్ పరీక్షలో ప్రతిభ చాటిన 70 మంది విద్యార్థుల్లో 8 మంది విద్యార్థులు నగదు, మెరిట్ సర్టిఫికెట్స్ 37 మంది విద్యార్థులు మెడల్స్ సర్టిఫికెట్స్ 25 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్లను అందుకొని శ్రీ చైతన్య పాఠశాల సత్తా చాటారని అన్నారు. ఒలంపియాడ్ పరీక్ష అనేది విద్యార్థుల ప్రతిభ ప్రపంచ స్థాయిలో శిఖరాలను చేరడంలో సహాయం చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం సురేష్ ,ఆర్ ఐ కోటయ్య చౌదరి ,ప్రిన్సిపాల్ దీప ,కోఆర్డినేటర్ రమణయ్య, డీన్ ఉమామహేశ్వరరావు, ఏవో గోపాల్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## ఉద్యానవనాల నిర్వహణ మరింత మెరుగుపడాలి మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు







విభారే న్యూస్. కర్నూల్ ప్రతినిధి. జనవరి 22నగరంలో ఉద్యానవనాల నిర్వహణ మరింత మెరుగుపరచాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నేతాజీ నగర్‌లోని ఉద్యానవనాన్ని,రాంబోట్ల దేవాలయం వద్ద బందు రహదారిని, అలాగే వీకర్ సెక్షన్ కాలనీలోని నూతనంగా నిర్మించిన మురుగు కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం కోసం ఆయా కాలనీ వాసులు ఉద్యానవనాలకు వస్తుంటారని, అధికారులునిర్వహణసక్రమంగానిర్వహించాలని పేర్కొన్నారు. పిచ్చిమొక్కల తొలగింపు, చిన్నపాటి మరమ్మత్తులు, నిర్మాణాలు, పచ్చదనం పెంపునకు సంబంధించిన పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలనిఆదేశించారు.అదేవిధంగా రాజ్ విహార్, వినాయక ఘాట్,ఐదు రహదారుల కూడలి ప్రాంతాల్లో కమిషనర్ పారిశుద్ధ్యపనులనుపరిశీలించారు. కార్యక్రమంలో డిఈఈలు క్రిష్ణలత, గిరిరాజు, ఏఈ భాను ప్రతాప్, తదితరులు పాల్గొన్నా

## ఈనెల 25వ తేదీన గురు రాజా స్కూల్ మైదానంలో దివ్యాంగుల క్రీడా పోటీలు :డాక్టర్ రవి కృష్ణ

### నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 22- బుధవారం నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాల యంలో నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో నంద్యాల పారా స్పోర్ట్స్ సంఘం గౌరవాధ్యక్షులుగా శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని . డాక్టర్ దస్తగిరి రెడ్డి సంఘం గౌరవాధ్యక్షులుగా వ్యవహరించడానికి అంగీకరించినందుకు సంఘం కార్యవర్గం ధన్యవాదాలు తెలియ చేసింది. డాక్టర్ దస్తగిరి రెడ్డి దివ్యాంగుల క్రీడలు, సంక్షేమానికి తమ వంతు సహకారం ఇస్తామని తెలిపారు. ఈనెల 25వ తేదీ శనివారం ఎన్జీవోస్ కాలనీలోని శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానంలో దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నా మని,100,200, 400,800,1500మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, డిస్కస్, జావలిన్, త్రో బాల్ అంశాలలో శారీరక, మానసిక, కంటిచూపు, మరుగుజ్జు దివ్యాంగులకు వివిధ వైకల్యక్యాటగిరిలలోక్రీడలునిర్వహించి,ఈనెల 30వతేదీ గుంటూరులో జరగను న్న రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో నంద్యాల తరఫున పాల్గొనే క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందని సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,ఎం. పీ.వి.రమణయ్య ప్రకటిం చారు. ఆసక్తిగల దివ్యాంగ క్రీడాకారులు శనివారం ఉదయం 10 గంటలకు పోటీలు నిర్వహించే స్థలానికి చేరుకోవాలని కోరారు.

# జిల్లాలో పోలీసుల కృషి, పనితీరు అభినందనీయం...

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి శ్రీ ద్వారక తిరుమల రావు








విభారే న్యూస్ కర్నూల్. జనవరి 22 ప్రజలకు మేరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో పని చేయాలి. విజబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలి. సైబర్ నేరాలను కట్టడి చేయాలి.విస్తృతంగా సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలి. గౌరవ ముఖ్యమంతి ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్ ఉండాలని, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలనుఅరికట్టాలని కర్నూలు జిల్లా పోలీసు యంత్రాంగానికి సూచించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి శ్రీ ద్వారక తిరుమల రావు తెలిపారు.ఈ సంధర్భంగా బుధవారం ఉదయం గౌరవ డిజిపి శ్రీ ద్వారకా తిరుమలరావు కర్నూలు జిల్లాకు విచ్చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియందగ్గరపోలీసులనుండి గౌరవవందనం స్వీకరించారు. నంతరం వ్యాస్ ఆడిటోరియం ఎదుట మొక్కలను నాటారు.పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు.సైబర్ నేరాలను కట్టడి చేయాలన్నారు. చిన్న పిల్లలు, మహిళల పై జరిగే లైంగిక నేరాలను అరికట్టాలన్నారు. పోలీసు బృందాలు ఏర్పాటు చేసి నేరాలను చేధించాలన్నారు. విస్తృతంగా టెక్నాలజీ వినియోగించాలన్నారు. సిఐలకు డిఎస్పీలుగా త్వరలో పదోన్నతులు కల్పిస్తామని తెలిపారు. అనంతరం డిజిపి ని కర్నూలు రేంజ్ డిఐజి , కర్నూలు జిల్లా ఎస్పీ శాలువతో సన్మానించినటరాజవిగ్రహా జ్ఞాపికను అందజేశారు.అనంతరం డిజిపి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎఎస్పీ ట్రైనీగా కర్నూలు జిల్లాలో పని చేశానన్నారు. ఎఎస్పీ ట్రైనీగా పని చేసిన విషయాలను, జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగిందన్నారు. నేరాలు అరికట్టడం , శాంతిభద్రతల పరిరక్షణ విషయాల గురించి జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష చేయడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లా పోలీసుల పనితీరు సంతృప్తికరంగా ఉందన్నారు. కర్నూలు ఎస్పీ గా పని చేస్తున్న శ్రీ జి. బిందు మాధవ్ కాకినాడ కు బదిలీకావడం జరిగిందన్నారు . ఆయనతో కూడా మాట్లడం జరిగిందన్నారు. కొత్తగా జరుగుతున్న నేరాల పట్ల, క్రైమ్ రివ్యూ విషయంలో టెక్నాలజీ వాడుకోవాలనే విషయాలను కేసులు త్వరితగతిన పురోగతి సాధించాలని జిల్లా పోలీసు అధికారులకు తెలిపారుమ్యాన్ ఫవర్ తగ్గించి , సాంకేతికత పరిజ్ఞానం వినియోగిస్తూ కేసులు చేధించాలన్నారు. ప్రజలకు మేరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతోనే పోలీసు యంత్రాంగం పని చేయాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ, కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ హోంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ ఎం. మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, డిఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు, హేమలత, భాస్కర్ రావు, ట్రైనీ డిఎస్పీ ఉష శ్రీ, సిఐలు , ఆర్ ఐలు ఉన్నారు.

## అభివృద్ధి బాటలో వైయస్ ఆర్ నందమూరి నగర్ టిడిపి ఇంచార్జ్ దేరెడ్డి శివ నాగిరెడ్డి



విభారెన్యూస్నం ద్యాలమాప్రతినిధి జనవరి 22--అభివృద్ధి బాటలో వైయస్ ఆర్ నందమూరి నగర్ పరుగులు పెడుతున్నాయని వైయస్ఆర్ నగ ర్. నందమూరి నగర్ టిడిపి పార్టీ ఇన్ చార్జ్ దేరెడ్డి శివనాగిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం వైయస్ ఆర్ నగర్ లో నందమూరి నగర్ లో సీసీ రోడ్ల నిర్మాణానికి డ్రైనేజీ పనులకు మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్ తో కలిసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం టిడిపి పార్టీ ఇన్ చార్జ్ దేరెడ్డి శివనాగిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైస్ నగర్. నందమూరి నగర్ అభివృద్ధి లో పరుగులు పెడుతున్నాయని అన్నారు. అలాగే బుధవారం కోటి పదమూడు లక్షల పనులకు మంత్రి భూమి పూజ చేశారని తెలిపారు. మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ ప్రజల మనోభావాలు దెబ్బ తీసిన అమిత్ షా

### మంత్రి పదవికి రాజీనామా చేయాలి
### జిల్లా కాంగ్రెస్ భారీ పాదయాత్ర
### రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అంబటి రామకృష్ణ యాదవ్





విభారే న్యూస్. కర్నూల్ ప్రతినిధి. జనవరి 22కేంద్రమంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కర్నూలు జిల్లా కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి అంబటి రామకృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జై బాపూజీ, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో భాగంగా రామకృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని కేంద్రమంత్రి అమిత్ షా పార్లమెంటులో అంబేద్కర్ ని జపించే బదులు, భగవంతుని జపిస్తే మోక్షం లభిస్తుందని అంబేద్కర్ ని అవమానపరిచారని అమిత్ షా ఉద్దేశం భారత రాజ్యాంగాన్ని మార్చేయాలని ఉద్దేశంగా ఉందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళల హక్కులను కాలరాయాలను చూస్తున్నారని రాజ్యాంగాన్ని రచించిన భారత రాజ్యాంగ పితామహుడు అంబేద్కర్ ని అలాంటి మహనీయుని అవమానించిన అమిషా ని ప్రధాని నరేంద్ర మోడీ గారు బర్తరఫ్ చేయకుండా ఇంతకాలం చూస్తూ ఊరుకుంటున్నారని అమిత్ షా మాటలు అతని దురహంకారానికి నిదర్శనమని విమర్శించారు. రాహుల్ గాంధీ సంవిధాన్ బచావో కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని రామకృష్ణ తెలియజేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పి మురళీ కృష్ణ మాట్లాడుతూ హోమ్ మంత్రి అమిత్ షా గారు వెంటనే రాజీనామా చేయాలని లేకుంటే ప్రధాని మోదీ మంత్రి పదవి నుండి అమిషా ని బర్తరప్ చేయాలని, కూటమి నాయకులు అధికారంలో ఉన్నారంటే ఎంపీ, ఎమ్మెల్యేలు, రాజ్యాంగం వల్లనే పదవులు వచ్చాయి తప్ప స్వతహాగా చేసింది ఏమీ లేదని అంబేద్కర్ ని అవమానిస్తే యావత్ దేశ ప్రజలను అవమానించినట్లేనని మీ మాటలు వెనక్కి తీసుకొని స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని మురళీకృష్ణ గారు డిమాండ్ చేశారు. అమిత్ షాచేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ అతను వెంటనే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పి రాజీనామా చేయాలని కోరుచూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారి పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి జూ షర్మిల ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే టీటీడీ బోర్డు మాజీ సభ్యులు పరిగెల మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన పాదయాత్ర జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమై అమిత్ షా డౌన్ డౌన్, కాంగ్రెస్ పార్టీ జిందాబాద్, అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పి మంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలి అని నినాదాలు చేస్తూ నెహ్రూ రోడ్, చౌక్ బజార్, గడియారం హాస్పిటల్, పెద్ద మార్కెట్ మీదుగా పాత బస్టాండు వద్దగల అంబేద్కర్ సర్కిల్ వద్దకు చేరుకున్న కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరము ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు గారు నియోజకవర్గాల కోఆర్డినేటర్లు ఎమ్మిగనూరు ఎం ఖాసిం వలి, ఆలూరు చిప్పగిరి లక్ష్మీనారాయణ, ఆదోని జి రమేష్ యాదవ్, పత్తికొండ బి క్రాంతి నాయుడు, మంత్రాలయం పి మురళీకృష్ణమరాజు జిల్లా ఓబీసీ చైర్మన్ డివి సాంబశివుడు ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు బి బతుకన్న, ప్రధాన కార్యదర్శి ఎన్ సుంకన్న, కాంగ్రెస్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల కాంగ్రెస్ నాయకులు కే వెంకటరెడ్డి, ఎన్ సి బజారన్న, ఎజాస్ అహ్మద్, బి సుబ్రహ్మణ్యం, ఈ లాజరస్, షేక్ ఖాజా హుస్సేన్, అనంతరత్నం మాదిగ వై మారుతి రావు చిప్పగిరి వినోద్ కుమార్, రాఘవేంద్ర రెడ్డి రియాజుద్దీన్ షాహిద్ అహ్మద్, షేక్ అక్బర్, రమేష్, అమన్, డబ్ల్యూ సత్యరాజు నవీద్, అబ్దుల్ హై షేక్ మాలిక్ రవి తుగ్గలి రవి కుమార్, జాన్ సదానందం వసి బాషా, మిన్నెలా, వసీం మహిళా కాంగ్రెస్ పుష్ప మల్లేశ్వరి శ్రీలత అధిక సంఖ్యలో ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## రేపే జిల్లా బాస్కెట్ బాల్ జట్టు ఎంపికలు

కర్నూల్ జనవరి 22 ఈనెల విజయవాడలో 28 నుంచి 31 వరకు జరగబోయే మొదటి రాష్ట్రస్థాయి 23 సంవత్సరాల లోపు బాలుర మరియు బాలికల బాస్కెట్ బాల్ పోటీలలో పాల్గొనే కర్నూలు జిల్లా జట్టు కోసం ఈ నెల 23 వ తేదీన డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ బాస్కెట్ బాల్ క్రీడా ప్రాంగణంలో సాయంత్రం 5 గంటలకు జిల్లా జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి భాను ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఎంపికలకు వయస్సు ధ్రువీకరణ పత్రంతో హాజరు కాగలరని తెలిపారు. ఇతర వివరములకు 9985161007 నెంబర్లో సంప్రదించగలరు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190